# నాన్నా-నేను-చిన్నా

-కర్లపాలెం హనుమంతరావు

**మా నాన్న సినిమాల్లో గుమ్మడిలాగా గంభీరంగా వుండేవాడు. మమ్మల్నెప్పుడూ పన్నెత్తి మాటన్నా అనేవాడు కాదు. మా తరపున చివాట్లన్నీ అమ్మకే.**

**మేం అయిదుగురు అన్నదమ్ములం. ఇద్దరు అక్క చెల్లెళ్ళు. నేను మూడో వాడిని అవటంచేత అందరితో కలిసి వుండే అవకాశం కలిగింది. చివరి ముగ్గురూ పుట్టి పెరిగే సమయానికి పైముగ్గురూ అంటే మా పెద్దన్నయ్యా, చిన్నన్నయ్యా, అక్కయ్యా పెళ్ళిళ్ళు చేసుకొని వేరే ఊళ్ళకు వెళ్ళిపోయారు.**

చిన్నతనం రోజులు నాకు బాగా గుర్తు.

మా నాన్న చదువు విషయంలో చాలా స్ట్రిక్టు. గోలీకాయలు, బొంగరాలు, బచ్చాలులాంటి ఆటలు ఆడనిచ్చే వాడు కాదు. గాలిపటం ఎగరేయటానికి వెళ్ళినందుకు నా తరువాత వాడికి బాగా తన్నులు పడటం నాకు బాగా గుర్తు.

మాకు సొంత స్కూలుండేది. దానికి మేనేజర్ అండ్ హెడ్‌మాస్టర్ మా నాన్నే. నేను ఐదో తరగతి దాకా అక్కడే చదువుకున్నాను. ఎప్పుడూ టైముకి స్కూలుకు పోయింది లేదు. మా నాన్న నా కన్నా లేటుగా వచ్చి ముందు వెళ్ళిపోయేవాడు. హెడ్ మాస్టర్ గదా. ఊళ్ళో మంచీ మర్యాదా వుండేది. మమ్మల్ని కూడా పంతులు గారి పిల్లలని బాగా మన్నించేవారు.

మాది పెంకుటిల్లు. వరండా చాలా పొడుగ్గా ఉండేది. పాతిక మంది పిల్లలు దాకా కూర్చుని చదువుకోవచ్చు. ఎనిమిదో క్లాసు దాకా ట్యూషన్లుండేవి. వాళ్ళకి మా నాన్న ఎప్పుడోగాని చదువు చెప్పేవాడు కాదు. అయినా వచ్చే వాళ్ళు. అట్లా వచ్చే వాళ్ళల్లో చాలా మంది కోమట్ల పిల్లలు. బాగా డబ్బున్న వాళ్ళు. చదువు మాత్రం సరిగా అబ్బేదికాదు. మా నాన్న చేత చావుదెబ్బలు తింటుండే వాళ్ళు. వరండాలో వాళ్ళకు పడే దెబ్బలు నట్టింట్లో వున్న మా వీపులమీద పడినట్లుండేది. అందుకని మా నాన్నంటే మాకు చాలా భయంగా ఉండేది.

పొద్దస్తమానం పిల్లలు అట్లా వాకిట్లో పడి చదువుతున్నవి వద్దాన్నా చెవుల్లో వచ్చి పడతయ్‌గదా. చదువు నాకు చాలా సులభంగా అబ్బింది. మూడో తరగతిలో ఉన్నప్పుడే అయిదో క్లాసు వాళ్ళ పాఠాలు వచ్చేవి. మా నాన్న ఇంట్లో లేనప్పుడు పిల్లలు గోల చేయకుండా వాళ్ళకేదైనా చెప్పమని మా అమ్మ నన్ను పురమాయించేది. పైక్లాసు వాళ్ళకూ్కడా డిక్టేషన్ ఇచ్చి తప్పులు రాస్తే బెత్తం పెట్టి కొట్టేవాడిని.

మా నాన్న చేతుల్లో నాకూ్కడా ఒకసారి దెబ్బలు పడ్డాయి. చిన్నతనంలో నాకు తొందరపాటు జాస్తి.

ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయి. తెలుగు పేపర్లో మూడు వ్యాసాలిచ్చి ఏదేని ఒకటి రాయమని ఛాయిస్ ఇచ్చారు. నేను తొందర్లో ఏదేని ఒకటి రాయమన్నారు గదా అని ఇచ్చిన మూడూ చూసుకోకుండా నాకు నచ్చిన దీపావళి వ్యాసం రాశాను. తప్పు తెలుసుకునే వేళకి టైమయిపోయింది. ఆ రోజు చూశాను మా నాన్న ఉగ్రనరసింహావతారం. పేపరు నా మొహానకొట్టి వరండా మీద నుండి క్రిందకి తోసేశాడు.

బాధతో, అవమానంతో ఏడ్చుకుంటూ ఇంట్లోకెళ్ళి ముసుగుతన్ని పడుకున్నాను. అన్నం తినలేదు. రాత్రంతా నిద్రలేదు. మర్నాడు లెక్కల పరీక్ష. వెళ్ళాలా.. వద్దా! అడగాలంటే భయం. తెల్లారు ఝాముహన నిద్రపట్టింది.

మెలుకువ వచ్చేసరికి బాగా పొద్దెక్కింది. 'ఏమిట్రా మొద్దు నిద్ర. అవతల పరీక్షకు టైమవుతుంటేనూ' అని అమ్మ అంటుంటే అక్కడే ఉన్న నాన్న వంక చూశాను. 'ఈసారైనా వళ్ళు పెట్టుకుని రాయి. పో' అన్నాడు. అంతే ఒక్క క్షణంలో తయారై పరీక్ష హాలుకు పరుగెత్తాను.

రిజల్ట్సు వచ్చే రోజున పిల్లలందరం హైస్కూలుకు పరుగెత్తికెళ్ళాం. టాపులో నా నెంబరుకు ఎదురుగా ఫస్టు రేంక్ అని రాసి వుంది. అప్పట్లో ఇప్పట్లా ఈ ర్యాంకులూ, వాటికోసం పోటీలు.. అవీ... ఇంతగా లేవు. సంతోషంగా ఇంటికి పరుగెత్తికెళుతుంటే దారిలోనే మా నాన్న కనిపించాడు. సాములు కొట్లో కూర్చుని వున్నాడు.

ప్రసాదు పెన్ను కొత్తది కొని నా జేబులో పెట్టాడు నవ్వుతూ. నా దోసిలినిండా చాక్‌లెట్లు పోసి పో అన్నాడు.



నాకిప్పటికీ గుర్తు ఆ నవ్వు మొహం. అపురూపమైన ఆ నవ్వు మొహం!

నా చిన్నతనమంతా అట్లాగే చదువుల్లో ఫస్టుగా సాగింది. నాకు సినిమాల పిచ్చి జాస్తి. మా నాన్న ఎంత స్ట్రిక్ట్ అయినా సినిమాల విషయంలో చాలా ఉదారంగా ఉండేవాడు.

ఎట్లా కలిగిందో నాకు పెద్దయింతర్వాత డాక్టరవాలి అనే కోరిక బలంగా ఉండేది.

'బాగా చదివే వాళ్ళకి డాక్టరవటం కష్టమేం కాదు' అంటుంటే వాడు నాన్న.


అప్పుడు ఇప్పటిలాగా ఇంటర్ మీడియట్ లేదు. ఎస్సెల్సీ, తరువాత పియుసీ అని వుండేవి. లేకపోతే సెవెన్త్ ఫారం. నేను సెవెన్త్ ఫారమే చదివాను. పబ్లిక్ ఎగ్జామ్‌లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సంవత్సరం ముందు నుంచే సినిమాలు చూడటం మానేశాను. రాత్రింబవళ్ళు చదువే చదువు. వేరే ధ్యాసలేదు. ఆరోగ్యం కూడా దెబ్బతింది. మా అమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకొనేది. మా తమ్ముళ్ళు, చెల్లెలు నా దగ్గరికి రావటానికే బెదిరిపోయేవాళ్ళు. అంత చిరాగ్గా వుండే వాడిని. స్కూల్లో టీచర్లు కూడా చాలాసార్లు మందలించారు నా ధోరణికి. ఎవ

రెన్ని మాటలన్నా మా నాన్న మాత్రం నన్ను ఒక్క మాటనలేదు. ఆయన ఒక్క మాటన్నా చాలు నా కాన్సన్‌ట్రేషన్ మొత్తం దెబ్బతిని పోయేది. ఆయన మౌనం కూడా నా మనసు మీద అంత బలంగా ప్రభావం చూపించేది.

పరీక్షలు దగ్గరికొస్తున్న కొద్దీ నాలో నెర్వస్‌నెస్ పెరగటం మొదలయింది. ఒక రోజు నిద్రలో లేచి, పాఠాలు వప్పచెప్పుకుంటూ రోడ్డు మీద కెళ్ళిపోయానంట. ఆ మర్నాటి నుంచి నాన్న నేను పడుకునే మంచం పక్కనే తనూ మంచం వేసుకొనేవాడు.

పరీక్షలు నెల రోజులు వాయిదాపడ్డాయి. నాలో ఒక్కసారిగా నిస్సత్తువ ఆవరించింది. పుస్తకం పట్టుకుంటే-చాలు కళ్ళు తిరగటం... ఒక రకమైన డిప్రె




న్నానే... నా పరువు తీస్తావా ఏందీ!' అంటూ నా తలను తన వళ్ళోకి తీసుకున్నాడు.

అప్పటిదాకా నాలో అదిమిపెట్టిన దుఃఖం ఒక్కసారిగా కట్టలు తెంచుకుని పొంగింది.

ఎంతసేపు అట్లా మా నాన్న ఒళ్ళో తలపెట్టుకుని ఏడ్చానో తెలియదు గానీ మనసంతా ఎంతో తేలిగ్గా అయిపోయింది.

వరదనీరు వచ్చి బురదనీటిని కొట్టేసినట్లయింది.

మెదడంతా మళ్ళీ చురుగ్గా పనిచేయటం మొదలుపెట్టింది.

వారం రోజుల్లో రివిజన్ పూర్తి చేశాను. పరీక్షలు చాలా బాగా రాశాను. పరీక్షలు రాసే రోజుల్లో ప్రతి రోజూ నాన్న హాలు బైట నా కోసం ఎదురు చూస్తూ నిలబడి ఉండేవాడు.

ఆ నెల రోజుల్లో నేను నాన్నకెంతో దగ్గరయ్యాను. ఇప్పటిదాకా ఆయన నన్నో అర్భకుడి కింద జమకట్టాడు. ఇప్పుడు మా మధ్య ఏదో కొత్త బంధం మొదలయింది. ఆయన నన్నో పెద్దవాడిగా భావించి సాధక బాధకాలు నాతో మాట్లాడుతుంటే మొదట్లో నాకు బిడియంగా అనిపించినా క్రమంగా అలవాటయింది.

తండ్రి బాల్యంలో గురువుగా, యవ్వనంలో స్నేహితుడిలాగా వుండాలన్న సూత్రాన్ని నాన్న ఎంత సులువుగా, సహజంగా ఆచరణలో పెట్టాడో తలుచుకుంటే నాకిప్పుడు ఆశ్చర్యమేస్తుంది.

రిజల్ట్సు వచ్చాయి. నాకు చాలా మంచి మార్కులొచ్చాయి. మా నాన్న ఆనందం అంతా ఇంతా కాదు. చిన్న పిల్లవాడిలాగా అందరికీ అదే మాట చెప్పేవాడు. 'మా వాడిని డాక్టరు చేస్తా' అని ఎన్ని సార్లన్నాడో ఆ నెల రోజుల్లో. గుంటూరు మెడికల్ కాలేజీ నుండి అప్లికేషన్ తెప్పించాడు. ఇద్దరం కలిసి కూర్చుని అప్లికేషన్ పూర్తి చేశాం. అప్పుడు ఇప్పట్లా జిరాక్సులు లేవు. గెజిటెడ్ ఆఫీసరు చేత అటెస్టేషన్ చేయించాలి. వాళ్ళు ఒక పట్టాన చేసేవాళ్ళు కాదు. ఆ తంటాలన్నీ మా నాన్నే పడ్డాడు. ఒక మంచి ముహూర్తం చూసి కవరు పోస్టులో వేయించాడు.

ఆ రోజు రాత్రి వరండాలో పడుకున్న నాకు నిద్రపట్టక అటూ ఇటూ దొర్లుతున్నాను.

మధ్య గదిలో నుండి మా అమ్మా నాన్నల మాటలు వినిపిస్తున్నాయి. వాళ్ళ మాటల్లో పదే పదే నా పేరే దొర్లుతుండటంతో ఆసక్తిగా ఒక చెవ్వు అటు వేశాను.

అమ్మ అంటోంది. ''దేనికండీ... పిచ్చి సన్నాసికి అన్ని ఆశలు కల్పిస్తారూ... వాడికి గుంటూరులో సీటు వచ్చినా చదివించే తాహతు మనకుందా! ఇల్లు చూస్తే ఈ తీరుగా వుంది. ఇంకా ఆడపిల్లకు పెళ్ళి చేయాలి. పెద్దాళ్ళిద్దరికీ ఎట్లాగో అయిపోయింది. వీడికీ అట్లాగే అవుతుంది.''

''వీడిని ఎట్లాగైనా మెడిసిన్ చదివించాలని వుందే'' అంటున్నాడు నాన్న.

'మెడిసిన్ చదివిస్తారా? ఇల్లు గడవడమే కష్టంగా ఉంటే'.

'స్కాలర్‌షిప్పుకోసం ప్రయత్నం చేస్తే'.

'అదేం చాలుతుందండీ.... చక్కగా పెద్దాడి దగ్గరికి పంపించండి. డిగ్రీ పూర్తి చేస్తాడు. వీడిని పైకి చదివిస్తే మిగిలిన వాళ్ళనీ చదివించాలి. అది వీలవుతుందా?'

'పొలం కొంత అమ్ముదామనుకుంటున్నానే. రేపొకసారి మా అన్నయ్య దగ్గరిక్కూడా వెళ్ళొస్తా...' అంటున్నాడు నాన్న.

నాలో ఆందోళన మొదలయింది. నా చదువుకేదో ఆటంకం ఏర్పడబోతుందని నా సిక్స్త్ సెన్స్ చెబుతోంది.

మర్నాడు ఊరెళ్ళిన నాన్న మూడు రోజుల తరువాత తిరిగొచ్చాడు.

ఆ రోజు రాత్రి అమ్మా, నాన్నా ఎందుకో ఘర్షణ పడ్డారు. నా పాపిష్టి చదువును గురించి గొడవ పడుతున్నారేమో!

మా నాన్నకు కోపమొస్తే ఇంట్లో ఉండడు. ఏ అర్థరాత్రో ఇంటికొచ్చి నిశ్శబ్దంగా పడుకొంటాడు. తెల్లారకుండానే లేచివెళ్ళిపోతాడు. ఇంట్లో ఏమీ తినడు. ఆయన తినలేదని మా అమ్మా పస్తుంటుంది. చిన్నతనం నుండీ అది మాకు అనుభవమే.

మా నాన్న అట్లాగే ముభావంగా ఉంటున్నాడు.

అమ్మ ఊరికే కళ్ళ నీళ్ళు తుడుచుకుంటోంది.

అప్పుడు తెలిసొచ్చింది నాకు 'డబ్బు లేనివాడు చదువుకోవటం ఎంత కష్టమో. మంచి చదువుకు కావాల్సింది మంచి తెలివి తేటలొక్కటే కాదు మంచి ఆస్తి కూడా వుండాలి.'

ఆరోజు రాత్రి మా నాన్న నన్ను తన పక్కలో కూర్చోపెట్టుకున్నాడు. పక్కనే నేలమీద అమ్మ కొంగు పరుచుకుని పడుకొని వుంది. పిల్లలు వళ్ళు మరిచి నిద్రపోతున్నారు. కరెంటు వుండేది కాదు మా ఇంట్లో. కిరోసిన్ దీపం గుడ్డి వెలుతుర్లో గోడల మీద నీడలు అస్పష్టంగా పడుతున్నాయి. అట్లా గోడమీద పడిన నీడలో మంచం మీద పడుకుని వున్న నాన్న అచ్చంగా అంపశయ్య మీద పడుకున్న భీష్మాచార్యుడిలాగా ఉన్నాడు. చుట్టూ పేరుకున్న నిశ్శబ్దంలోనుంచీ మా నాన్న నోటినుంచీ వస్తున్న ఒక్కొక్క మాటనే మౌనంగా విన్నాను.

''రాముడూ! పొలం బేరానికి వెళ్ళాను కానీ పడనీయలేదురా పెద్ద నాన్న. పోనీ కొద్దిగా డబ్బు సాయం చెయ్యమన్నా, వాడు నిలదొక్కుకున్న తరువాత తీరుస్తాడు అని నీ తరఫున హామీ ఇచ్చా. లేదన్నాడు. ఉన్నా ఇవ్వనన్నాడు. ఒక్కడి కోసమే ఆస్తి అమ్మేస్తే మిగిలిన వాళ్ళనేం చేస్తావూ అన్నాడావాడు. మీ అన్నలదీ అదేపాట.''

నేనేమీ మాట్లాడలేదు. నన్ను దగ్గరకు తీసుకుని నా జుట్టులోకి వేళ్ళు పోనించి నిమురుతూ 'నువ్వెం దుకురా ఈ ఇంట్లో పుట్టావూ' అని కళ్ళు నీళ్ళు పెట్టుకున్నాడు.

మా అమ్మ దిగ్గున లేచి వచ్చింది.

''మీరు వూరికే అట్లా ఇదైపోకండి... అయే దేదో అవుతుంది. ముందు మీరు మంచి నీళ్ళు తాగండి ... రాముడూ నువ్వు పోయి పడుకోరా. నిన్ను చూస్తున్నంత సేపూ నాన్న ఇట్లాగే హైరానా పడతాడు'' అంటూ నన్ను పక్క గదిలోకి పంపిం చింది.

పడుకున్నానే గానీ నిద్ర రావటం లేదు. ఏవేవో ఆలోచనలు. పిచ్చి ఆలోచనలు. రోడ్డుమీద నడు స్తుంటే పక్కనే ఉన్న కొండలమీద నుండి పుస్తకాలు బండరాళ్ళలాగా మీదమీదకి దొర్లుకొస్తున్నాయి. నేను భయంతో అరుస్తూ పరుగెత్తుతున్నాను. నన్నే తరుముకుంటూ వస్తున్నాయా బండరాళ్ళలాంటి పుస్తకాలు. ఒకటా, రెండా.. వందలు.. వేలు... లక్షలు!

'రాముడూ! రాముడూ!' అని అరుస్తోంది అమ్మ.

ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను. అమ్మ ఏడు స్తోంది.

''నాన్నకేమిటో అయిందిరా! పెద్దగా గుఱక పెడుతున్నాడు. ఎంత లేపినా లేవటం లేదు.''

ఒక్క ఉదుటున నాన్న పక్కలోకెళ్ళి పడ్డాను.

''నాన్నా!... నాన్నా.. నాన్నా''

ఎంత పిలిచినా బదులులేదు. గుఱక పెరిగిపో యింది. చేతులూ, కాళ్ళూ బిగుసుకుపోతున్నాయి. ఫిట్స్‌లాగా వచ్చింది. నోట్లోంచి నురగ, ఆయనేదో చెప్పటానికి ప్రయత్నిస్తున్నాడు!


అప్పటికే చుట్టుపక్కల వాళ్ళందరూ పోగ య్యారు.

ఇంట్లోని పిల్లలు ఏడుస్తున్నారు. ఏడవని వాడిని నేనొక్కడినే.

ఎవరో వెళ్ళి డాక్టరుని పిలుచుకొచ్చారు. దగ్గరికి వెళ్ళిన డాక్టరును ఆయన తోసేశాడు. అతి బల వంతం మీద ఇంజెక్షన్ ఇవ్వాల్సి వచ్చింది. 'హార్ట్ ఎటాక్ వచ్చింది సివియర్‌గా. వెంటనే హాస్పిటల్లో జాయిన్ చెయ్యాలి' అన్నాడాయన కిట్ సర్దుకుని వెళ్ళిపోతూ.

నాకేం చెయ్యాలో తోచలేదు. నాన్న నా స్థితిలో చూడంగానే నా మెదడు మొద్దుబారిపోయింది.

ఎవరెవరో వచ్చి ఏమిటేమిటో చేస్తున్నారు.




తెల్లారిన తరువాత పెద్దన్నయ్యా, చిన్నన్నయ్యా వచ్చారు.

అప్పటికే నాన్న ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. హైదరాబాద్ నుండి రావాల్సిన అక్కయ్య కోసం ఆ రాత్రంతా నాన్నను నట్టింట్లో చాపమీద పడుకోబెట్టారు. తల దగ్గిర దీపం పెట్టా రు. అది కొండెక్కకుండా ఆగి ఆగి నూనె పోస్తూ ఉండమన్నారు నన్ను.

నేను నాన్న తల దగ్గిర అట్లాగే కూర్చుని ఆయన మొహంవంకే చూస్తూ జ్యోతి కొండెక్కకుండా తెల్లార్లూ అట్లా నూనె పోస్తూనే ఉన్నాను.

అక్కయ్యొచ్చేసరికి తెల్లవారింది.

ఏడుపులూ పెడబొబ్బల మధ్య నాన్న పాడెమీద పడమటి దిక్కుకి ప్రయాణమై వెళ్ళిపోయాడు శాశ్వతంగా.

అంతటా ఏడుపులు... పెడబొబ్బలు... ఏడ వని వాడిని నేనొక్కణ్ణే. మెదడంతా మొద్దుబారి పోయింది. మబ్బులు కమ్మేసిన ఆకాశంలాగా నిస్తే జంగా అయిపోయింది మనసు.

మెడికల్ కాలేజీ నుండి వచ్చిన కాగితాల్ని నేను చూడకుండా చింపేసింది అమ్మ.

డిగ్రీ చదవటానికి పెద్దన్నయ్య వాళ్ళ ఊరు వెళ్ళిపోయాను.

●●●

అదే పనిగా టెలిఫోను మోగుతోంది.

''చూడండీ! చిన్నాగాడేమో'' అంటోంది మా ఆవిడ.

టైము పదకొండు గంటలయింది. పడుతూ లేస్తూ వెళ్ళి ఫోనందుకున్నాను. ఏదో రాంగ్ నంబర్.

''వాడి దగ్గర నుండి ఫోనొచ్చి చాలా రోజుల యిందండి!.. వంట్లో కూడా బాగాలేదన్నాడీ మధ్య'' అని గొణుక్కుంటోంది మా ఆవిడ.

''మనకున్న ఆత్రం వాడికెందుకుంటుంది! ఉన్నా తీరికుండద్దూ, మనకంటే బోలెడంత తీరిక.''

''పోనీ మీరే ఒకసారి చేయరాదూ.. సంగతు లన్నా తెలుస్తాయి.''

నాకు మాత్రం వాడితో మాట్లాడాలనీ, వాడి గొంతు వినాలనీ వుండదూ!


అయినా అంతదూరంలో ఉన్న వాడితో ఐదు నిముషాలు మాట్లాడినా బోలెడంత బిల్లవుతుంది.

భరించొద్దూ! పెన్షన్ రాళ్ళ మీద బతికున్న ముసలి ప్రాణాన్ని, ఈ సంగతి ఆవిడకు తెలియదు కనకనా... అయినా తల్లిప్రాణం. వాడే వారాని కొక్కసారైనా ఫోన్ చేసి మాట్లాడితే బాగుణ్ను.

తీరిక లేదంటాడు.

తల్లిదండ్రులతో మాట్లాడానిక్కూడా తీరిక లేని మహా ఉద్యోగమేందో - ఆ మహాసముద్రాల అవ తలవాడు చేస్తుంది! అని నిట్టూర్చాను. అంతకన్నా చేయగలిగిందేముంది కనక.

'దీనికంతటికీ కారణం మీరే' అని దెప్పి పొడు స్తుంటుందెప్పుడూ మా ఆవిడ. 'వాడిని చిన్నతనం నుండీ అట్లా రెచ్చగొట్టింది మీరే. వాడు డాక్టర్ కావా లని పట్టుపట్టి కూర్చున్నారు. డాక్టరైన వాడు ఇంచక్కా ఎక్కడికో ఎగిరిపోయాడు'. మా ఆవిడ ఆరోపణలో నిజం లేకపోలేదు.




పెద్దలు తమ తీరని కోరికలను పిల్లల ద్వారా తీర్చుకోవాలని ప్రయత్నించటం తప్పో ఒప్పో నాకు తెలీదు కానీ, నా విషయంలో జరిగింది అదే.

'మా నాన్న నన్ను డాక్టరు చెయ్యలేకపోయాడు. నేనన్నా నా కొడుకును డాక్టరుగా చూడాలి' అనుకొనే వాడిని.

ఆ ఉద్దేశంతోనే వాడిని వద్దన్నా బలవంతంగా ఇంటర్లో బై.పి.సి గ్రూపులో చేర్పించింది.

నా కోరిక మీద వాడు బై.పీ.సి చదివాడు. నా కోరిక మీదే ఎమ్‌సెట్ కోచింగ్‌కి వెళ్ళేవాడు.

నా కోరిక తీర్చడానికి ఎంత కఠోర పరిశ్రమ చేసే వాడు పిచ్చి సన్నాసి!

తెల్లారు ఝామున ఐదింటికి నిద్రలేచి కోచింగ్ కని బైటికెళ్ళిన పిల్లాడు మళ్ళీ ఇంటికొచ్చేసరికి సాయంత్రం ఏడయ్యేది. తోటకూర కాడలాగా వాడి పోయి ఉండేవాడు.

'కష్టపడి చదవందే సీటు రాదు నాన్నా' అనే వాడు.

అంతకష్టపడి చదివినా సీటు రాలేదు. అదృష్టం కూడా కలిసి రావాలి.

మెడిసన్‌లో సీట్లు తక్కువ, పోటీ ఎక్కువ. ఏ రిజర్వేషన్‌కూ అవకాశంలేని వాళ్ళకు సీటు రావటం మరో కష్టం. మా వాడికి వచ్చింది పన్నెండొందల రేంకు.

'ఇది మంచిరేంకే. ఇంతకన్నా పెద్ద రేంకు వచ్చిన దాసుకు సీటొచ్చింది' అన్నాడు నిరాశగా. దాసు కులం వేరు. మాది అగ్రవర్ణమాయె!

వాడి నిరాశను చూసి నేను దిగులు పడ్డాను. ఎక్కడ నీళ్ళు కారిపోతాడోనని 'ఇంకోసారి ట్రై చెయ్యరా ... ఏదైనా నువ్వు డాక్టర్‌వి కావాల్సిందే' అన్నాను.

నా మాట కాదనే అలవాటు లేదు వాడికి.

మళ్ళీ కోచింగ్‌కి వెళ్ళాడు. ఈసారి పోయిన సారంత పట్టుదలగా చదవలేదు.

అవకతవకలు, అక్రమాలు, గందరగోళాల మధ్య కోర్టు కేసు తర్వాత రిజల్ట్స్ డిక్లేర్ చేశారు. ముందుసారి కన్నా పెద్ద రేంకు వచ్చింది.

రిజల్ట్స్ వచ్చిన రోజున వాడి మొహం చూడా లంటే భయం వేసింది.

వాడు పూర్తిగా మాతో మాట్లాడటం మానే శాడు. ఏదైనా అడిగితే ఆ.. వూ.. అని ముక్తసరిగా బదులు ఇస్తాడు.

వీడిని కంప్యూటర్లో చేర్పిద్దామని ఆలోచన చేస్తుండగా ఒకరోజు ఇంత పెద్ద కవర్ తెచ్చి చేతికి చ్చాడు.

తెరిచి చూస్తే మణిపాల్ మెడికల్ కాలేజీకి అప్లి కేషన్. వాడికి ఆ ఎంట్రన్స్‌లో మంచి రేంకే వచ్చింది. సంవత్సరానికి లక్షకు పైనే అవుతుంది. మొత్తం ఏడె నిమిది లక్షలైతే కాని చదువు పూర్తికాదు.

'ఎక్కడి నుండి తేనురా అంత డబ్బు!' అనడి గాను.

'మా ఫ్రెండ్ వాళ్ళ నాన్న బేంకులో ఆఫీసరు. వాళ్ళ బేంకులో ఎడ్యుకేషన్ లోన్ ఇప్పిస్తానన్నాడు. ఐదు లక్షల దాకా వస్తుంది.'

మిగిలింది నేను పెట్టుకోవాలన్న మాట. అన్ని ఎరేంజ్‌మెంట్లు అంత పకడ్బందీగా ముందే చేసుకుం టున్న వాడిని ఎట్లా వారించాలో అర్థంకాలేదు.

'నా వల్ల కాదు' అని చేతులెత్తేశాను.

వాడు సత్యాగ్రహం మొదలుపెట్టాడింట్లో. అన్నం తినడు. నీళ్ళు తాగడు. స్నానం చెయ్యడు. ఒక్క మూడు రోజులకే వాడి మొహంలో ప్రేతకళ వచ్చిపడింది. వాడి అమ్మయితే ఒకటే ఏడుపు. వాడు మంకుపట్టు వదిలేటట్లు లేడు.

లొంగిరాక తప్పలేదు.

ఎడ్యుకేషన్ లోన్ తీసుకున్నాను ఇల్లు తనఖా పెట్టి.

వాడు సంతోషంగా బండెక్కి పోతుంటే 'పోనీలే వాడి ఆనందమే మా ఆనందం' అనుకున్నాం. ఒక్కడే గదా నలుసు. నెలనెలా టంచనుగా డి.డీ పంపించాలి. ఎప్పుడైనా కాస్త ఆలస్యమైందంటే ఫోనులో గొడవ చేసేవాడు. వాడు మాత్రం అక్కడ ఎట్లా వుంటాడు డబ్బు లేకుండా!

ఆ ఐదున్నర సంవత్సరాలు ఎంత బరువుగా గడి చాయో!

వాడి రిజల్ట్సు వచ్చిన రోజున ఇంతకాలం పడిన కష్టమంతా దూదిపింజలాగా తేలిపోయింది.

'ఇకనైనా వాడు ఇంట్లో వుంటాడు. ఇక్కడే ఏదైనా ప్రాక్టీసు చేసుకుంటాడు. ముందు వాడికి పెళ్ళి చెయ్యాలి. మంచి సంబంధాలు చూడండీ' అంటూ మా ఆవిడ పడిన హైరానా అంతా ఇంతా కాదు.

వాడు మాత్రం ఇంటిపట్టున ఒక్క క్షణమైనా వుండేవాడు కాదు. ఇంట్లో ఉన్నంతసేపయినా ఫోను పట్టుకుని స్నేహితులతో మాట్లాడుతుండేవాడు.

'ఎడ్యుకేషన్ లోన్ తీర్చాల్సిన గడువు దగ్గరి కొస్తుంది. వీడేదైనా హాస్పిటల్లో చేరితే కొంత వెసు లుబాటుగా ఉంటుంది. ఈ విషయం ఎట్లా కదిలిద్దామా' అని నేను ఆలోచిస్తున్నాను.

ఒక రోజు వాడే నా దగ్గిరకొచ్చి కూర్చున్నాడు.

'నాన్నా... నాకు బోస్టన్‌లో పి.జి చేసే అవకాశం వచ్చింది' అన్నాడు.

'పి.జి కోసం అంత దూరమెందుకురా!' అంది వాళ్ళమ్మ.

'నీకు తెలీదు లేవే' అని విసుక్కున్నాడు.

'నేను వెళ్ళాలి. మీరు కాస్త మనీ ఎడ్జస్ట్ చెయ్యాలి నాన్నా' అన్నాడు.

'ఏం పెట్టి చేసేదిరా... నీకు తెలుసుగా నా పరిస్థితి. ఎడ్యుకేషన్ లోన్ ఇంకా అలాగే వుంది'

అన్నాను.

'ఇల్లు అమ్మేసి బాకీ తీరుద్దాం. బెనారస్ కయ్యే ఖర్చులు కూడా అందులో కలిసొస్తాయి'.

వాళ్ళమ్మ ఏడ్చి మొత్తుకున్నా వినలేదు. పోనీ పెళ్ళి చేసుకోరా... కట్నం డబ్బుతో నీ ఇష్టం వచ్చి నట్టు చేసుకో. ఇల్లు మాత్రం అమ్మొద్దు అని ఆవిడ గోల.

'ఇప్పుడేం పెళ్ళి... ముందు. పి.జీ కానియ్యి' అని లేచి వెళ్ళిపోయాడు.

ఇల్లు బేరం పెట్టక తప్పింది కాదు.

ఎడ్యుకేషన్ లోన్ క్లోజ్ చేసి, మిగిలిన దానితో వాడిని బెనారస్ పంపించాను.

'ఎంతా రెండేళ్ళూ.. ఎంతసేపు తిరిగిరానూ... అప్పుడు వాడు ఎంత సంపాదిస్తాడనుకొన్నావూ.. పేరుకు పేరు... సంపాదనకు సంపాదనా' అని కలలు కనే వాళ్ళం నేనూ, వాళ్ళమ్మా.

రెండు సంవత్సరాలైతే ఇట్టే గిర్రున తిరిగినయ్.

నేనా ఏడాదే రిటైరయ్యాను. డ్యాక్టర్ కిరణ్ ఎం.డి అయ్యాడు.

నా కోరిక నెరవేరింది. మా నాన్న కోరిక కూడా ఈ విధంగా నెరవేర్చుకున్నందుకు నాకు గొప్ప తృప్తి గా ఉంది.

చిన్నా ఇంటికి తిరిగి వచ్చిన తరువాత ఇంకా బిజీ అయిపోయాడు.

ఇప్పుడు మేము అద్దె ఇంట్లో వుంటున్నాము. చాలా ఇరుకుగా వుంది అని చిరాకు పడేవాడు.

'ఆ మాటకొస్తే ఇండియానే ఇరుకుగా ఉంది. ఇక్కడ ప్రతిభ వున్నా రాణించలేము. పైకి రావా లంటే ఎన్ని అడ్డంకులూ! ఈ కోటాలు, రికమండే షన్లు.. వీటి మధ్య అసలు 'వర్తు' మరుగునపడి పోతుంది... అందుకే నేను ఎబ్రాడ్‌కి ట్రై చేస్తున్నా' అన్నాడో రోజు.


నా పక్కలో బాంబుపడినట్టయింది.

'ఇదన్యాయం' అని నా మనసు మూగగా రోదిం చింది.

'ఇక్కడి పేద ప్రజలు కట్టిన పన్నులతో సబ్సి డైజ్డ్ ఎడ్యుకేషన్ కారుచవగ్గా సంపాదించుకుని, ఆ నైపుణ్యాన్ని డాలర్లకోసం ఎక్కడో ఉపయోగిస్తా ననటం ఖచ్చితంగా దోపిడీయే' అన్నాన్నేను.

'ఇదంతా ట్రాష్ డాడీ! ...' అని నవ్వి వెళ్ళిపో యాడు వాడు.

ఇప్పుడు నా నిర్ణయంతో పనిలేదు వాడికి. అన్ని ఏర్పాట్లూ చేసుకుంటున్నాడు. కేలిఫోర్నియాలో ఉద్యోగానికి ఆఫరొచ్చింది.




వీసా గొడవల్లో మహాబిజీగా ఉన్నాడు.

'పోనీ పెళ్ళైనా చేసుకుని పోరా' అంటోంది వాళ్ళమ్మ.

'మీ ఇష్టం' అన్నాడు.

ఇంక ఆవిడ హడావుడికి పట్టపగ్గాల్లేవు. ఎక్కడె క్కడి సంబంధాలు పట్టుకు రావటం మొదలు పెట్టింది.

వాడు మద్రాసు వెళ్ళి తిరిగొచ్చేటప్పటికి పెళ్ళి కూతుళ్ళ ఆల్బమ్ రడీగా ఉంచిందీవిడ.

భోజనాలైన తరువాత వాడి ముందు పెట్టింది ఈ ఆల్బమ్.

వాడు అల్బం అట్టయినా ముట్టలేదు.

జేబులో నుండి ఒక ఫోటో తీసి చూపించాడు. 'ఎలాగుందీ అమ్మాయి... చెప్పవే' అన్నాడు నవ్వుతూ.

మాకు నోట మాట రావటం లేదు.

''కేలిఫోర్నియాలో జాబ్. ఈవిడ ఫాదర్ రిక మెండేషన్ మీదే వచ్చింది నాన్నా. ఆయనక్కడ పెద్ద కంప్యూటర్ ఇంజనీరు. ఈ అమ్మాయి కంప్యూ టర్స్ చేస్తుందక్కడ. ఈ రిలేషన్‌వల్ల నాకు గ్రీన్‌కార్డు దొరుకుతుంది. అంటే అక్కడ పర్మినెంట్‌గా సెటిల యిపోవచ్చన్నమాట.''

'మరి మమ్మల్నేం చేద్దామనుకుంటున్నావురా!' వాళ్ళమ్మ కళ్ళు వర్షించటానికి సిద్ధంగా ఉన్న మేఘా ల్లా ఉన్నాయి.

ఆవిడ ఈ హోమ్ రిలేషన్‌ని తట్టుకోలేకుండా వుంది. కొడుకు మీద ఎన్నో ఆశలు పెంచుకుంది. కనీసం ఒక్క మాటైనా చెప్పకుండా పిల్లను తీసు కొస్తున్నాడు. ఎప్పటికీ అందకుండా ఎక్కడికో ఎగిరి పోతానంటున్నాడు. ఆవిడ బోరున ఏడుస్తుంటే నేనే సముదాయించాను.

'వాడు చేసింది ఈ కాలంలో అందరూ చేస్తు న్నదే. ఇంత చదువు చదివి మన ముందు కూర్చో మంటే ఎట్లాగే. మనకేబాధ లేకుండా చక్కగా వాడే పిల్లను వెతుక్కున్నాడు. ఆ సంబంధమే చేసుకో నియ్ సంతోషంగా. అక్కడికే వెళ్ళనీయి ఆనందం గా. వాడికి మనం అడ్డు రాకూడదు.'

హడావుడిగా పెళ్ళి జరిగిపోయింది. అసలు పెళ్ళి ధూంధాంగా చేస్తాట్ట కేలిఫోర్నియాలో వాళ్ళ మామగారు. వాడు ప్రయాణమై వెళ్ళే రోజు నేనూ, వాళ్ళమ్మా బొంబాయి దాకా వెళ్ళాము.

చిట్టిచిట్టి చేతులతో చిటికెన వేలు పట్టుకుని తడబడుతూ నా నట్టింట్లో అడుగులు వేయటం నేర్చుకున్న నా చిన్నా ఏ తడబాటు లేకుండా విమాన మెక్కి అట్లా పడమటి దిక్కుకేసి వెళ్ళిపోతుంటే మళ్ళీ మా నాన్నే గుర్తుకొచ్చాడు. మనసంతా మబ్బులు కమ్మిన ఆకాశంలాగా అయిపోయింది. తిరిగొస్తూ అన్నాను నేను 'మనం ఓల్డ్ ఏజెడ్ హోమ్‌కి పోదాం లేవే దిగులుపడకు.'

'వద్దండీ. మనమట్లా వెళ్ళిపోతే అందరూ వాడినే ఆడిపోసుకుంటారు. ఎట్లాగో ఇట్లాగే గడి పేద్దాం' అందామె.